ఇంటర్ వర్సిటీ జూడో పోటీలకు కేయూ జట్ల ఎంపిక

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 2 : పంజాబ్‌లోని గురునానక్ దేవ్ యూనివర్సిటీలో 5, 6న జరిగే సౌత్, వెస్ట్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ జూడో (పురుషుల, మహిళా) జట్లను ఎంపిక చేసినట్లు కేయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పురుషుల టీమ్‌లో శరత్, జైదీప్, భువనేశ్వర్ సింగ్, దర్శిత్ నాయక్, నాగేంద్ర, రోహన్ సింగ్, సంజీవ్, మహిళా టీమ్‌లో సుప్రియ, సిరిచందన, జాహ్నవి, జ్ఞాననిఖిత, అంకిత, వాసంతి, నక్షత్ర ఉన్నారు. ఈ జట్లకు పీడీ రాజేశ్ మేనేజర్‌గా వ్యవహరిస్తారని తెలిపారు.

రేపు జేఎన్‌ఎస్‌లో అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 2 : జేఎన్‌ఎస్‌లో ఆదివారం సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు కార్యదర్శి సారంగపాణి తెలిపారు. అండర్-8, 10, 12, 14 బాయ్స్ అండ్ గర్ల్స్, 8 ఏళ్ల వారికి స్టాండింగ్ లాంగ్‌జంప్, 10, 12 ఏళ్ల వారికి లాంగ్ జంప్, షార్ట్‌పుట్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల వారు సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు. ఎంపికైన వారు ఈ నెల 10న కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని పేర్కొన్నారు. వివరాలకు 93901 04499 సంప్రదించాలని కోరారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **HANAMKONDA Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **KANDALA RAKESH, S/O. K. VENKATARAJAM** Resident of H.No. 2-31, Arvapalli, Hasanparthy, Warangal. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

The M.Tiled & A.C. Sheet Roof House with Open place, bearing G.P. H.No. 2-31, to an extent of 554.00 Sq.Yards & 463.19 Sq.Mtrs., including M.Tiled Roof Plinth Area: 526.00 Sq.Feet & A.C. Sheet Roof Plinth Area 287.00 Sq.Feet., situated at Arvapalli Village & Grampanchayath, Hasanparthy Mandal, Hanumakonda District (Previously Warangal Urban District). within the Registration District Warangal, and jurisdiction of Joint Sub-Registrar Warangal (R.O.). Boundaries: East: H.No. 2-32 of K.Srinivas & 9'-0" wide Land, West: H.No. 2-35 of B.Mogili & H.No. 2-30 of M.Komuraiah, North: Open plot K.llaiah & H.No. 2-30 of M.Komuraiah, South: 12'-0" wide Road & Open place of B.Mogili.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal.Cell: 9849365117

PUBLIC NOTICE

This is inform to the general public that my client **KAREEMUNNISA,** C/o. Mirza Ahmed Baig, aged about 60 years, Occupation: Household, R/o. H: No. 3-2-61, Raipura, Hanamkonda1, Dist: Hanamkonda, TS (U). is intending to purchase **Open Plot no. 24,** Admeasuring to **344.30 Sq. Yrds (or) 287.86 Sq.Mtrs** in Survey No. **499/A,B,C** situated at **Bheemaram Revenue Village, Hasanparthy Mandal, Hanamkonda Dist,** and within the jurisdiction of the Sub-Registrar Office, Hanamkonda Dist.., **Hereinafter referred to as 'SCHEDULED PROPERTY'.,** the particulars of which are more vividly given in the schedule annexed hereto. Is bounded by, **EAST: 25'-00 Road, WEST: Plot No. 40 of P. Rajamouli, NORTH: Plot No. 25 of Bankat lal Vyas, SOUTH: Land of Others.,** from **MAREDUGONDA BRAHMAIAH,** S/o. Veeraiah, aged about 56 years, Occupation: Pvt Emp., R/o. H: No. 2-4-1024/8/10/129, Lashkar Singaram, Vidya Nagar, Hanamkonda, Dist: Hanamkonda, TS (U). **Having acquired the same by virtue of Registered Sale Deed vide Document No. 2570 of 2012,** Dated: **29.03.2012**, Registered at the (then) office of S.R.O Warangal. Therefore, notice is hereby published call for objections from the general public with regard to the subject cited above, if anyone have any objection please inform to the below mentioned advocate **within a week** from the date of this publication with documentary proof if any.

SCHEDULE OF PROPERTY

ALL THAT THE PROPERTY **Open Plot no. 24, Admeasuring to 344.30 Sq. Yrds (or) 287.86 Sq.Mtrs in Survey No. 499/A,B,C situated at Bheemaram Revenue Village, Hasanparthy Mandal, Hanamkonda Dist.,** Within the limits of GWMC, Warangal and within the Jurisdiction of District Registrar and Sub Registrar, (then) office of S.R.O Warangal.,and bounded by: NORTH: Plot No. 25 of Bankat lal Vyas, SOUTH: Land of Others, EAST : Open Plot of Bommaraju Narendar, WEST: Plot No. 40 of P. Rajamouli.

Sd/- **MOHD ABDUL HALEEM,**
Advocates & Associates, Hyd Off: HB LAW Associates, # 105, 1 Flr, New Nasser Complex, Opp: City Civil Court, Hyd. **Hnk Off:** 1-7-48/1, Sri Sai, Colony, Subedari, Hnk. Cell: 9849632452.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **KONDAM SUKANYA** (New Name), previously called **BUCHAMMA CHANDUPATLA** (Old Name), R/o. H.No. 31-1-253/6, Bhadrakali Nagar, Road No.2, Bheemaram Village, Hasanparthy Mandal, Hanumakonda Dist., T.S., India. solemnly declare

లోన్స్

★SBI లో ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగస్తులకు శుభవార్త.. ఎటువంటి సమస్యలున్న Solve చేసి అన్ని రకాల లోన్స్ ఇప్పించబడును. సంప్రదించండి సెల్: 9493910808.
NTW-321488

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- జేఎన్ఎస్ ఇండోర్ స్టేడియంలో మెగా జాబ్ మేళా

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 2 : విద్యార్థులు, యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకుని ఉద్యోగావకాశాలు పొందాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ జేఎన్ఎస్ ఇండోర్ స్టేడియంలో తెలంగాణ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేలాది మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు వివిధ కంపెనీలు ఈ మెగా జాబ్ మేళాను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. హైదరాబాద్, వరంగల్ తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన 65కు పైగా కంపెనీలు ఉద్యోగావకాశాలను కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహిస్తున్నాయని, అవకాశాన్ని సద్వినియోగం

జాబ్‌మేళాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

చేసుకోవాలని సూచించారు. జాబ్ మేళాలో వేలాది మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా అభ్యర్థులకు వివిధ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేసి ఆఫర్ లెటర్స్ అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, యూత్ సర్వీసెస్ అధికారి జగన్నాథం పాల్గొన్నారు.

డివిజన్ల అభివృద్ధే ఏకైక లక్ష్యం

పశ్చిమ నియోజకవర్గంలోని డివిజన్ల అభివృద్ధే ఏకైక లక్ష్యమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ నగరంలోని 9, 10వ డివిజన్లలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైస్రాయ్ బార్ నుంచి ఐకే ఫంక్షన్‌హాల్ ఏరియాలో రూ.50 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణానికి, రూ.30 లక్షలతో లక్ష్మీపురంలో సీసీ రోడ్డు, రూ.14 లక్షలతో సైడ్ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, చీకటి శారద-ఆనంద్, వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ నసీం జహాన్, డివిజన్ అధ్యక్షులు కుమార్ యాదవ్, మహ్మద్ జాఫర్, బంక సరళ, చీకటి ఆనంద్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నర్సంపేట, ఫిబ్రవరి 2: రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన ఘటన నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్డులో శుక్రవారం రాత్రి జరిగింది. తిమ్మరాయిన్‌పహాడ్‌కు చెందిన పసూనూరిబాబు, మేరమ్మ(40) దంపతులు టీవీఎస్ చాంప్‌పై ఇంటికి వెళ్తున్నారు. పట్టణం దాటగానే వెనుక నుంచి వచ్చిన బైక్ ఢీకొట్టింది. దీంతో భార్యాభర్తలు కిందపడగా, మేరమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని నర్సంపేట మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రైలులో నుంచి పడి వ్యక్తి..

ఖిలావరంగల్, ఫిబ్రవరి 2: వరంగల్ హంటర్‌రోడ్డులోని మినీ రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో రైలులో నుంచి పడి సుమారు 28 ఏళ్ల వయస్సు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై ఐలయ్య తెలిపారు. మృతుడు 5.6 అడుగుల ఎత్తు, రెడ్ కలర్ ఫుల్ టీషర్టు, బ్లూకలర్ జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడు. రైల్వే అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు.

రైలు ఢీకొని మరో వ్యక్తి..

కాజీపేట, ఫిబ్రవరి 2 : కాజీపేట-పెండ్యాల్ రైల్వే స్టేషన్ల మధ్య రైలు ఢీకొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శుక్రవారం జరిగింది. కాజీపేట జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ సాయి ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేట మండలం రాంపేటకు చెందిన చల్లా కుమారస్వామి (43) కుమ్మరిగూడెం రైల్వే గేట్ సమీపంలో పట్టాలు దాటుతుండగా, సికింద్రాబాద్ వెళ్తున్న గూడ్స్ రైలు ఢీకొట్టింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

అన్నారం చెరువులో మహిళ మృతదేహం

పర్వతగిరి, ఫిబ్రవరి 2: అన్నారం షరీఫ్ దర్గా చెరువులో గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని కనుగొన్నట్లు ఎస్సై వీరభద్రరావు శుక్రవారం తెలిపారు. ఛామన చాయ, ఎత్తు 5.4 అడుగులు, 20 నుంచి 25 ఏళ్లలోపు వయస్సు కలిగి ఉందని పేర్కొన్నారు. నలుపు రంగు పంజాబీ డ్రెస్ ధరించి ఉందని, వివరాలకు 87126 85241, 8712685242లో సంప్రదించాలని సూచించారు.

బెల్ట్‌షాపుపై టాస్క్‌ఫోర్స్ దాడి

మడికొండ, ఫిబ్రవరి 02: మడికొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తరాలపల్లి గ్రామంలోని గంగాపురం స్వరూప ఇంట్లో నిర్వహిస్తున్న బెల్టుషాపుపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం దాడి చేశారు. నిర్వాహకుల నుంచి రూ. 6,030 విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

బాల్యమిత్రుల ఆర్థిక సాయం

నర్సంపేట, ఫిబ్రవరి 2 : పట్టణానికి చెందిన సకినాల కుమారస్వామి ఇటీవల మృతి చెందగా, బాల్యమిత్రులు అతడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ.1.50 లక్షలను మృతుడి చిన్న కూతురు పేరున డిపాజిట్ చేసి పత్రాలను అందజేశారు.

చింతలపల్లి పీఏసీఎస్ సెక్రటరీ సస్పెన్షన్

సంగెం, ఫిబ్రవరి 2 : మండలంలోని చింతలపల్లి పీఏసీఎస్ సెక్రటరీని డీసీవో శుక్రవారం సస్పెండ్ చేశారు. పీఏసీఎస్ కార్యదర్శి మహేందర్ రైతులకు సకాలంలో ఫర్టిలైజర్స్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతూ ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు. ఈ నెల 1న డీసీవో సంజీవరెడ్డి పీఏసీఎస్ కార్యాలయానికి వెళ్లగా తాళం వేసి ఉంది. దీంతో కార్యదర్శి మహేందర్‌కు ఫోన్ చేయగా, లిఫ్ట్ చేయలేదు. దీంతో అతడిని సస్పెండ్ చేస్తూ డీసీవో ఉత్తర్వులు జారీ చేశారు. ఎఫ్ఎస్‌సీఎస్ కాపులకనపర్తి కార్యదర్శి రమణాచారిని ఇన్‌చార్జిగా నియమించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 2: వాహనదారులు రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాని వరంగల్ ట్రాఫిక్ సీఐ పిట్టల వెంకన్న కోరారు. సీకేఎం కాలేజీ నుంచి దేశాయిపేట రోడ్డు మార్గంలో ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లకు ఆయన శుక్రవారం పలు సూచనలు చేశారు. ట్రాక్టర్ డ్రైవర్లు తమ వాహనాల వేగాన్ని నియంత్రించి, రోడ్డుపై ఇసుక పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్డుపై ఇసుక పడడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ట్రాక్టర్లను సీకేఎం కాలేజీ వద్ద మాత్రమే ఉంచాలని సూచించారు.

పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి విరాళం

వేలేరు, ఫిబ్రవరి 2 : వేలేరులో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న పెద్దమ్మ తల్లి ఆలయానికి ఆదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, కుడా మాజీ డైరెక్టర్ బిల్లా యాదగిరి రూ.1,00,116 విరాళం అందించారు. శుక్రవారం ముదిరాజ్ కమిటీ సభ్యులకు డబ్బులు ఇచ్చారు.

విద్యార్థులు లక్ష్యసాధన దిశగా కృషి చేయాలి

మడికొండ, ఫిబ్రవరి 2: విద్యార్థులు లక్ష్యసాధన దిశగా కృషి చేసి జీవితంలో రాణించాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కజాంపురం దామోదర్ సూచించారు. మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులు బాలుర పాఠశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు మోటివేషన్ క్లాస్‌లు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎండీ ఖుర్షీద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్‌కుమార్, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ ఎస్ భాస్కర్, ఔటీరీచ్ వర్కర్ విజయ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ వీరాచారి, ఉపాధ్యాయులు యాదగిరి, భాస్కర్‌రాజు పాల్గొన్నారు.

10న జాతీయ సైన్స్ డే పోటీలు

హనుమకొండ సిటీ, ఫిబ్రవరి 2 : నేషనల్ సైన్స్‌డేను పురస్కరించుకొని ఈ నెల 10న హంటర్‌రోడ్డు ప్రాంతీయ సైన్సు కేంద్రంలో 8 నుంచి 10 వ తరగతి విద్యార్థులకు పెయింటింగ్, కవితలు, పాటలు, వక్తృత్వం తదితర పోటీలను నిర్వహించనున్నట్లు డీఈవో అబ్దుల్ హై తెలిపారు. పోటీకి ఒక్కరి చొప్పున పంపేటట్లు అన్ని యాజమాన్యాల హెచ్ఎంలు https://forms.gle/SGJtwmAX3RKbxkJs5 ద్వారా 6లోగా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9490112848లో సంప్రదించాలని సూచించారు.

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య

నర్సంపేటరూరల్, ఫిబ్రవరి 2: పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. మండలంలోని లక్నేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న టెన్త్ ఓరియంటేషన్-2024 తరగతులను శుక్రవారం ఆమె పరిశీలించారు. తొలుత తరగతి గదుల్లో ఉపాధ్యాయుల బోధనా తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా టెన్త్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఈవో వాసంతి, తహసీల్దార్ విశ్వప్రసాద్, ఎంఈవో రత్నమాల, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మాధురి, రిసోర్స్‌పర్సన్లు, టీచర్లు, సీఆర్పీలు పాల్గొన్నారు.

నిర్మాణ పనులను తర్వగా పూర్తి చేయాలి

నర్సంపేటలో జిల్లా దవాఖాన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కలెక్టర్ అన్నారు. సర్వాపురం శివారులో కొనసాగుతున్న దవాఖాన నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. రూ.70 కోట్ల అంచనా వ్యయంతో 250 పడకల సామర్థ్యంతో నిర్మిస్తున్న దవాఖాన పనులు 80 శాతం పూర్తయినట్లు చెప్పారు. అదే ప్రాంగణంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల భవన నిర్మాణానికి కేటాయించిన 9 ఎకరాల స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ, నర్సంపేట డీసీహెచ్ఎస్

లక్నేపల్లిలో ఓరియంటేషన్ తరగతులను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

డాక్టర్ గోపాల్, డాక్టర్ మనోజ్‌లాల్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కిషన్, సత్యనారాయణ, తహసీల్దార్ విశ్వప్రసాద్, ఆర్ఐ రజాక్ పాల్గొన్నారు.

తహసీల్దార్ల అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

ఖిలావరంగల్ : తెలంగాణ తహసీల్దార్ల అసోసియేషన్ 2024 సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య తన చాంబర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర సహాఅధ్యక్షుడు బండి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఎండీ ఇక్బాల్ అహ్మద్, తహసీల్దార్లు ఫణికుమార్, రాజేశ్‌గౌడ్, రమేశ్, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, సర్వేశ్వర్, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగ, సమావేశ మందిరంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంపై కలెక్టర్ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. డీఎంహెచ్‌వో వెంకటరమణ, ప్రకాశ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

దామెర, ఫిబ్రవరి 2 : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ గుర్రం రమేశ్ శుక్రవారం తెలిపారు. దామెర ఎక్స్‌ప్రెస్ ఫీడర్ మరమ్మతులు, విద్యుత్ తీగలకు తాకే చెట్ల కొమ్మలను తొలగించడం వంటి పనులను దృష్టిలో పెట్టుకుని సరఫరా నిలిపివేస్తున్నామని, ప్రజలు గమనించాలని కోరారు.

చింతగట్టు పరిధిలో..

హసన్‌పర్తి : చింతగట్టు సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మునిపల్లిలో ఆదివారం చింతగట్టు, సోమవారం కొమటిపల్లి, భద్రకాళీనగర్ విద్యుత్‌కు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రాక్టికల్‌కు 64 మంది గైర్హాజరు

గిర్మాజీపేట, ఫిబ్రవరి 2: ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు శుక్రవారం రెండో రోజుకు చేరాయి. జనరల్, ఒకేషనల్ కోర్సులు కలిపి 64 మంది గైర్హాజరైనట్లు డీఐఈవో తెలిపారు. రాయపర్తిలోని టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ కళాశాలను పరిశీలించినట్లు ఆయన చెప్పారు.

రేపు సాహితీ సదస్సు

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 2: శారదాకృష్ణ సాహితీ సామాజిక సాంకేతిక ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10.30 గంటలకు హనుమకొండ లష్కర్‌బజార్‌లోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ పాఠశాలలో 'భారత రాజ్యాంగం-పరిపాలన'పై సదస్సు నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు చేపూరి శ్రీరాం తెలిపారు. ప్రజాస్వామికవాదులు, సామాజికవేత్తలు విజయవంతం చేయాలని కోరారు.

అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 2: వరంగల్ మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 7, 8వ తరగతి విద్యార్థులు స్థానిక అగ్నిమాపక కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఫైర్ ఆఫీసర్ ఎ.శ్రీనివాసరావు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్, చమురుకు సంబంధించిన మంటలను ఆర్పే విధానం తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం అరుణ, టీచర్లు కిరణ్, సురేశ్, శివకుమార్, శ్రీధర్ పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థుల ర్యాలీ

దామెర, ఫిబ్రవరి 2 : మండలంలోని ఓగులాపురం సమీపంలోని పరకాల మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో చేరాలని కోరుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు శుక్రవారం వరంగల్-భూపాలపట్నం జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి ముస్లిం పెద్దలకు కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీలత మాట్లాడుతూ.. ఐదో తరగతిలో మైనార్టీ, నాన్ మైనార్టీ, ఆరు నుంచి ఎనమిదో తరగతి వరకు మైనార్టీ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో మైనార్టీ, నాన్ మైనార్టీ విద్యార్థులు అడ్మిషన్లు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

విద్యార్థుల రక్తదానం

కరీమాబాద్, ఫిబ్రవరి 2: తలసేమియా బాధితుల కోసం విద్యార్థులు రక్తదానం చేశారు. ఉర్సు బైపాస్ రోడ్డులోని తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాలలో చైర్మన్ తాళ్ల మల్లేశం ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్ల మల్లేశం మాట్లాడుతూ రక్తదానం చాలా గొప్పదన్నారు.

పరకాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

పరకాల, ఫిబ్రవరి 2 : పరకాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని పలు వ్యాపార సముదాయాలు, కూడళ్లు, కాలనీలను సందర్శించారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనుల వివరాలు, ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యలపై అధికారుతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధిలో పరకాల ప్రాంతం చాలా వెనుకబడిందని, రానున్న రోజుల్లో జిల్లా కేంద్రం తరహాలో సమగ్రాభివృద్ధి చేస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ తిరునహరి శేషాంజన్ స్వామి పాల్గొన్నారు.

పనుల వివరాలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

జాతర పోస్టర్‌ను ఆవిష్కరణ

ఆత్మకూరు : అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతర వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. పరకాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను కమిటీ సభ్యులు, పూజారులతో కలిసి ఆవిష్కరించారు.

ఉర్సులోని దర్గా ఉత్సవాలు ప్రారంభం

కరీమాబాద్, ఫిబ్రవరి 2: ఉర్సు దర్గా 468వ ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పకీర్ల విన్యాసాలతో పీఠాధిపతి నవీద్‌బాబా రాత్రి ఉర్సు నయాఘడీలోని తన(నవీద్ బాబా) ఇంటి వద్ద నుంచి గంధాన్ని తీసుకొచ్చి పవిత్ర సమాధికి గంధం(గంధలేపనం) పూయడంతో ఉత్సవాలు మొదలయ్యాయి. నేడు ఉత్సవాలు, 4న ముగుస్తాయి. మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్లు రవి, పోశాల పద్మ, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్, నాయకులు ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సీపీ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు.

పీఠాధిపతితో మేయర్ సుధారాణి, కార్పొరేటర్లు

అగ్రంపహాడ్ భక్తులకు సౌకర్యాలు కల్పిస్తాం

ఆత్మకూరు, జనవరి 2 : జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పిస్తామని పరకాల ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని అగ్రంపహాడ్ జాతర ఏర్పాట్ల పనులను ఆర్డీవో, పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రంపహాడ్ జాతరకు లక్షలాది భక్తులు వస్తారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, సీఐ రవిరాజు పాల్గొన్నారు.

బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరు సాగించాలి

సీఐటీయూ జాతీయ అధ్యక్షురాలు హేమలత

న్యూశాయంపేట, ఫిబ్రవరి 2 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై సమశీలపోరు సాగించాలని సీఐటీయూ జాతీయ అధ్యక్షురాలు హేమలత పిలుపునిచ్చారు. సీఐటీయూ జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలు శుక్రవారం ఫాతిమానగర్‌లోని బాలవికాసలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సీఐటీయూ పతాకాన్ని